# ప్రార్థన
# 10

## ఉపయోగం, నిరుపయోగం, దుర్వినియోగం, దూషణ

నా పాత నిబంధన కథానాయకుల్లో యోనాతాను ఒకడు. అతడు కూడా తన "గొర్రె బొచ్చును వేశాడు." మన కథ 1 సమూయేలు 14లో ఉంది. రాజైన సౌలు పాపం చేశాడు. అతని పరిపాలన చెడ్డ దానినుండి ఎక్కువ చెడ్డదిగా మారిపోతుంది. అయినా, అతనికి నమ్మకమైనవాడును పరాక్రమవంతుడునైన యోనాతాను అను ఒక కుమారుడు ఉన్నాడు. ఫిలిష్తీయులు అధికారంలో ఉన్నారు. కత్తులు చేయకుండునట్లు లోహపు పనివారిని ఇశ్రాయేలులోనికి అనుమతించడంలేదు. సైన్యానికి కేవలం గొడ్డళ్లు, ఈటెలు ఉన్నాయి, అయితే యోనాతానుకు దేవునియందు విశ్వాసముంది. నిర్దేవులైన ఫిలిష్తీయులను "కొట్టడానికి" తనతో రమ్మని తన ఆయుధములు మోయువానికి అతడు ఆజ్ఞాపించాడు. (అతడు ఎంత ఉత్సాహంగా ఉన్నాడో ఆలోచించు). వారు అధిక సంఖ్యాకులు, అధిక ఆయుధదారులు, అయితే పరిస్థితులు సరిగా ఉన్నాయి! యోనాతాను "తన గొర్రెబొచ్చును ఎలా వేశాడు"? "అధిక సంఖ్యలో ఉన్న శత్రువు ఒకే ఒక ఖడ్గముతో గోడ ఎక్కి రమ్మని నన్ను అడిగినట్లయితే, విజయానికి అది దేవుని గురుతైయుంటుందని" అతడు తన ఆయుధములు మోయువానితో అన్నాడు! మనం గొర్రెబొచ్చు వేయవలసింది ఈ విధంగానేనా? ఫిలిష్తీయులు సంతోషంతో యిష్టపడ్డారు. "చేతులతో కాళ్లతో" యోనాతాను పైకి ఎక్కి ఇరవైమందిని హతం చేశాడు. భూమి కంపించింది, ఫిలిష్తీయులు వణకారు! యోనాతాను దేవునికొరకు గొప్ప విజయం సాధించాడు.

1 సమూయేలు 14నుండి ప్రార్థన యొక్క నిరుపయోగము, దుర్వినియోగము, దూషణ, లేఖనానుసారమైన ఉపయోగము అనేవాటిని చూద్దాం. ప్రార్థనను ఉపయోగించు కొనక పోవడాన్ని గూర్చి మొదటిగా చూద్దాం. నాయకులును ప్రార్థనవలన మాత్రమే ఎన్నుకోరాదు, ప్రార్థన లేకుండ వారిని ఏరుకొనకూడదు. ఆ రోజుల్లో నాయకులను ఏరుకొనడంగాని ప్రీచర్లను కోరుకొనడంగాని, పరిస్థితులు బహు చిందర వందరగా ఉన్నప్పుడు జరిగాయి. ఎందుకు? దేవుని ప్రమాణాల్లో గాక తప్పుడు రాజకీయ ప్రమాణాలు అమలులో ఉన్నాయి. అపొ. 1లో యూదాకు ప్రతిగా అతని స్థానంలో మనిషిని ఏర్పరచుకొనడంలో పేతురు నిశ్చయమైయున్నాడు. ఆ మనిషి యోగ్యతలు గలవాడైయుండాలి. అలాటివారు యిద్దరు తేలారు. అప్పుడు దేవుడు నిర్ణయం తీసికొన్నాడు. మిషినెరీలు ప్రార్థన ఉపవాసములతో ఏరుకోబడ్డారు (అపొ. 13:1-3).

తరువాత, పెద్దలు ప్రార్థన ఉపవాసాలతో నియమించ బడ్డారు (అపొ. 14:23). మొదట ప్రార్థించు! కష్టకాలంగా ఉన్నప్పుడు, ప్రార్థించడం అవసరమని సంఘ నాయకులు కనుగొంటారు. అప్పుడు విజయం వస్తుంది. అప్పుడు, మరచిపోయి, ప్రార్థనను అలక్ష్యం చేయడం సులభమౌతుంది. ప్రార్థన అవసరత లేనంతగా ఏ సంఘము, ఏ నాయకుడు ఎదుగలేడు. యోనాతాను దేవునిబట్టి విజయం సాధించ గలిగాడు – తనంతట తానే దాన్ని సాధించలేదు! **మొదటిగా ప్రార్థించు!**

రెండవదిగా, ప్రార్థన యొక్క దుర్వినియోగాన్ని చూద్దాం. యోనాతాను ఎందుకు దూషకుడు? ఎందుకంటె ఫిలిష్తీయులు ఓడింపబడాలని దేవుడు కోరుకున్నాడు. యోనాతానుకు రహస్యమైన ఏ ఆలోచనాలేదు; తనకు సొంతమైన ఏ కార్యక్రమము లేదు; తన వ్యక్తిగతమైన మహిమను కోరలేదు. దేవుని మహిమయందు అతడు ఉల్లసించాడు. ఏదియెలాగున్నా, ప్రార్థనను దుర్వినియోగం చేయడం సులభం. ప్రార్థన తప్పు తెలియకుండ అరికట్టడానికి, మోస యుక్తమైన బోధనలకు ఎన్నడు ఉపయోగింపబడకూడదు. సువార్తికుడు ఒక ప్రణాళికను పెట్టి, ప్రార్థనతో దానిని మభ్యపెట్టకూడదు. తాను ప్రసంగించేటప్పుడు ప్రార్థించమని సువార్తికుడు అడుగకూడదు – ఆలకించుడని అతడు అడగాలి. ప్రసంగీకుడు ప్రార్థించ వలసిందే, కాని సిద్ధపాటు లేకుండ అతని ప్రసంగం తప్పిపోతుంది. ప్రసంగాలు ప్రార్థనలో నిలవాలి పరిశీలనతో సిద్ధం చేయబడాలి. ఎరగడానికి పఠించు; శక్తికొరకు ప్రార్థించు. పొడిగించడానికి ప్రార్థన భక్తి మార్గం కాదు. కార్యం జరిగించే సమయం ఉంది. అసమర్థతకు ప్రార్థన బదులైయుండనేరదు.

ప్రార్థన యొక్క దూషణను చూద్దాం. దుర్వినియోగానికి దూషణకు మధ్య వ్యత్యాసముంది. దుర్వినియోగం అవివేకంవలన కలుగుతుంది, దూషణ సార్థపరత్వం నుండి కలుగుతుంది. రెండును పాడుచేసేవే. మన ఏర్పాట్లను దీవించుమని దేవుని అధికార పూర్వకంగా అడగడం దూషణ. మన సొంత సౌఖ్యాన్ని, మహిమను వెదకడం దూషణ. “మనిషి మంచిగా కన్పించడానికి” ప్రార్థన ఎన్నడూ ఉద్దేశింపబడలేదు. ప్రార్థన – ముందుగా చేసే ఏర్పాటుకు, ప్రయాసకు, సామర్థ్యంగల నాయకత్వానికి లేక ఔదార్యానికి బదులైయుండనేరదు. బాధ్యతారహితంగా ఆర్థిక నిర్వహణం, వ్యక్తిగత మహిమను ఎదుర్కొనడానికి ప్రార్థన ఎన్నడూ ఉపయోగించకూడదు. వారు చేయని దానిని దేవుడు చేయాలని నాయకులు ప్రార్థించకూడదు. యేసు యింకను సంఘమునకు శిరస్సై యున్నాడు (ఎఫెసీ. 1:22, 23; కొలస్సీ. 1:17-19) శరీరము (సంఘము) శిరస్సు క్రింద ఉంది. క్రైస్తవ్యానికి యిది పునాది సూత్రమైయుంది. శిరస్సు శరీరాన్ని చలింపజేస్తుంది. శిరస్సు శరీరానికి సామర్థ్యం కలిగిస్తుంది.

నాల్గవది, లేఖనానుసారంగా ప్రార్థనను ఉపయోగించడాన్ని 1 సమూయేలు 14లో చూద్దాం. ప్రార్థన అలక్ష్యం కావచ్చు! దేవుని చిత్తంలో ఉండడం మనిషిని త్రోసివేయలేని స్థితిలో నిలుపుతుంది. ప్రతి ఆటంకానికి విరుద్ధంగా యోనాతాను చూస్తూ, “దేవుడు ఎక్కడ ఉండాలని కోరాడో మన శత్రువులు ఖచ్చితంగా అక్కడే ఉన్నారు” అని అన్నాడు! మొదటిగా ప్రార్థించు!

# ప్రార్థించు క్రీస్తు

## (యోహాను 17: 1-26)

"ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యమునకు వెళ్లుచుండెను" (లూకా 5:16).

దేవుడు ఎంత శక్తిగలవాడో ప్రార్థన అంత శక్తిగలదైయుంటుంది. ఎందుకంటె ఆయన దానికి బదులిస్తానని వాగ్దానం చేశాడు. ప్రార్థనకుండే హద్దులు దేవుని చిత్తము, ఆయన శక్తి యొక్క పరిమితియైయుంటుంది. యేసు ఈ సత్యాన్ని నమ్మి అభ్యాసం చేశాడు. లాజరు సమాధినొద్ద యేసు ఆయన ప్రార్థనా జీవితాన్ని వెల్లడి చేశాడు. యోహాను 11:41-43 యిలా అంటుంది,

> అంతట వారు ఆ రాయి తీసివేసిరి. యేసు కన్నులు పైకెత్తి - " తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడు నా మనవి వినుచున్నావని నేనెరుగుదును గాని నీవు నన్ను పంపితివని చుట్టు నిలిచియున్న యీ జనసమూహము నమ్మునట్లు వారి నిమిత్తమై ఈ మాటలు చెప్పితిననెను." ఆయన ఆలాగు చెప్పి - "లాజరూ, బయటికి రమ్మని" బిగ్గరగా చెప్పగా ...

**ప్రార్థించు క్రీస్తు!** ప్రార్థించు దేవుడు! ఆకర్షించుతుంది! యేసు "నరునిలో ఉన్న దేవుడు," కొలత లేనంత అత్మగలవాడు (యోహాను 1:1, 14-17; 3:34), **అయినను ఆయనకు ప్రార్థన అవసరమైయుంది!** భూమిమీద నివసించిన వారికంటె ఆయన ఎక్కువగా ప్రార్థించాడు. క్రీస్తు జీవితంలో ప్రార్థనకున్న ప్రాముఖ్యత, స్థానములను చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంటుంది.

కొన్ని మొండి వాస్తవాలు పోవు. ప్రార్థనను గూర్చి యేసు కొద్దిగా నేర్పించాడు - అతి గొప్ప ఉపదేశం లూకా 11లో దాఖలు చేయబడింది - తమకు ప్రార్థించ నేర్పుమని అపొస్తలులు అడిగినప్పుడు ఆయన ఈ సంగతి చెప్పాడు. వ్యతిరేక విధానంలో యేసు ప్రసంగించడంలో పని కలిగియున్నాడు (మత్తయి 6:5-8). ప్రార్థనను దుర్వినియోగం చేసేదానికి వ్యతిరేకంగా ఆయన హెచ్చరించాడు: మొదట, మనం వేషధారులవలె ప్రార్థింపవచ్చు (5 వ.); రెండవది, మనం ("అన్యజనులవలె" ప్రార్థించవచ్చు; 7 వ.). ప్రార్థనను గూర్చి యేసుకు చాలా అక్కర ఉండేది. మనకు సొంత "ప్రార్థనా గదులు" ఉండాలని సలహా యిచ్చాడు. రహస్యమందు చేసే ప్రార్థనలు బహిరంగంగా బహుకరించ బడతాయని ఆయన తెలిపాడు. గర్వముతోను, ప్రదర్శించుకొనడానికి గాను చేసే ప్రార్థనలను ప్రభువు గద్దించాడు. గెత్సేమనేలో తనతో ప్రార్థనకు రమ్మని పేతురు, యాకోబు, యోహానులను యేసు ఆహ్వానించినా, వారి యొద్దనుండి రాతివేత దూరము ఆయన వెళ్లి ప్రార్థించాడు (లూకా 22:41). యేసునకు ప్రార్థన చాలా రహస్యమైన సంగతి.

## వాస్తవాలు

ప్రార్థనను గూర్చిన యేసు బోధలోని మరికొన్ని వాస్తవాలను ఆలోచించుదాం. ప్రార్థనా భాగస్థులను యేసు ఎన్నడూ నియమించలేదు. కలిసి ప్రార్థించడంలో తప్పులేదు. అయితే అధికుడైన సహోదరునికి జవాబు యివ్వడం లేఖన విరుద్ధం. యేసుకు "ప్రార్థన యోధులు" ఎన్నడే లేరు. ఇది "తెలివితక్కువ తనం విత్తబోయినట్టుంది" అనేక వివరాలతో బోధించి ఆయన డెబ్బది మందిని పంపినప్పుడు, ఆయన ప్రార్థనను గూర్చి ప్రస్తావించలేదు (లూకా 10:1–16; లూకా 9:1–6 చూడు, అక్కడ యేసు తన అపొస్తలులను పంపుతున్నాడు). ప్రభువైన యేసు, ఆయన అపొస్తలుల యొక్క "దైనిక భక్తి"ని గూర్చి బైబిలు ఏమీ చెప్పదు. "నీ ప్రార్థనా జీవితం ఎలా ఉంది" లేక "దానిని గూర్చి ప్రార్థించు" అని ఆయన వారిని ఎన్నడూ అడుగలేదు. సమస్యలున్నవారికి, "దాని విషయమై ప్రార్థించుమని" ఆయన ఎన్నడూ సూచింపలేదు.

యేసు ఎన్నడు ప్రార్థనను ప్రోత్సహించలేదు (వృద్ధి చేయలేదు). "వ్యర్థమైన మాటలు వచింపవద్దు" అని ఆయన హెచ్చరించాడు, పేరు ప్రస్తావించి యేసు అపొస్తలులలో పేతురును గూర్చి మాత్రమే ప్రార్థించినట్టు బైబిలు తెలుపుతుంది. అయితే నిలకడగా ఉండమని తెలియజేశాడు (లూకా 22:31, 32). నాటికగాని, ప్రదర్శనశాలగాని, నవ్యతగాని, పాట కచ్చేరిగాని వాయిద్య బృదంగాని యేసుకు లేదు. ప్రార్థనే యేసుకు అధికారపూర్వకమైనది.

నిజమైన వాస్తవమేమంటే, ప్రార్థన యేసుకు మొదటిది. మనలో ఎక్కువ మందికి, ప్రార్థన యుద్ధానికి సిద్ధపాటైయుంది. యేసుకు ప్రార్థన యుద్ధమే! క్రీస్తు జీవితంలో ప్రార్థన పనిగాను, పరిచర్య బహుమానంగాను ఉంది. చెమట రక్త బిందువులవలె కారింది ఎక్కడ? గలిలయ సముద్రములో కాదు, పిలాతు యొక్క హాలులో కాదు, గొల్గతాలో కాదు! యేసు గెత్సేమనేలో ఉన్నప్పుడు, "ఆయన చెమట, నేల పడుచున్న గొప్ప రక్త బిందువులవలె ఆయెను" (లూకా 22:44). పరీక్ష వచ్చినప్పుడు యేసు జయించాడు, ఎందుకంటే ముందుగా ఆయన దానిని ప్రార్థనవలన చేపట్టాడు. దేవునికి లోబరచుకున్నాడు ... దేవునియందు సంపూర్ణంగా విశ్వసించాడు. ... దేవునికి అర్పించుకున్నాడు. మనం జీవితంలో ఓడిపోతాం ఎందుకంటె ప్రార్థనలో మనం ఓడిపోతాం! తండ్రితో ఉండి ఆయనతో మాట్లాడుకొనడం కంటె ఎక్కువ ప్రాముఖ్యమైనది యేసుకి ఏదీలేదు. తీర్మానం కల్వరిలో కాదు గెత్సేమనేలోనే జరిగింది. ఆయన నిజంగా "ప్రార్థించు క్రీస్తయి" ఉన్నాడు.

## సమయాలు

శ్వాసించడం ఎంత సహజమో ప్రార్థించడం యేసుకు అంతే సహజం. యేసు జీవితంలో ఇరవైకంటె ఎక్కువ ప్రార్థన సంఘటనలను సువార్త లేఖకులు దాఖలు చేశారు. ఆయన బిజీగా ఉన్నాడు కాని – ఎన్నడు అత్యధికమైన బిజీగా ఉండలేదు. ఆయన ఎన్నడు తొందరపడలేదు లేక తొందరలో ఉండలేదు. ముసలి, కుర్ర; గొప్ప, తక్కువ; ధనిక, పేద; మంచి చెడ్డ అయిన – 150కి పైగా ప్రభువు సంభాషణ కొరకైన సమావేశాలు

జరిపినట్టు సువార్త రచయితలు దాఖలు చేశారు. ఇంకను ఆశ్చర్యకరమైన విషయమేమంటే – అక్కర లేదనుకోగల ఆయన పరిస్థితి. ఆయన పరిపూర్ణుడు, శక్తివంతుడు, దయగలవాడు – అయినా ఆయనను విమర్శించడానికి, తీర్పు తీర్చడానికి, నిందించడానికి ఎవడైనా స్వతంత్రుడైయున్నాడు! యేసు యింటివారు, ఆయన శిష్యులు, ఆయన శత్రువులు వ్యక్తిగతంగా ఆయనను ఎదుర్కొన్నారు. ఆయన దీనమనస్సుకు యివ్వబడిన అభినందన అదే. యేసు ప్రార్థనకు సమయం తీసికున్నందున ఆయన జయించాడు.

ఉదయం పెందలకడనే యేసు ప్రార్థించడానికి లేచాడు (మార్కు 1:35). మానవునికి సేవ చేయకముందు ఆయన దేవుని కలిసికొన్నాడు, ప్రార్థించుతూ దినం గుండా నడిచిపో. ప్రార్థించడానికి పెందలకడ లే. ఒకరోజు యింకా ఎక్కువ బిజీగా ఉండబోయేటప్పుడు, యింకా కొంత పెందలకడ ప్రార్థించడానికి లే. ప్రార్థనకు పెందలకడ లేవలేనంత సోమరివా? క్రమం లేక అనేకులు ఎక్కువగా పోగొట్టుకుంటారు. ప్రార్థించడానికి యేసు ఎన్నడూ అంత బిజీగా లేడు. ప్రార్థనకు స్థలము, సమయము, క్రమము అవసరం. విలువైన దేనివలెనైనను ప్రార్థన కష్టమైన పని – అయినా అది మన ఆనందము, మన సంతోషము.

భోజనానికి ముందు యేసు ప్రార్థించాడు. ఓడింపబడిన శిష్యులు సిలువవేయబడిన వారాంతంలో ఎమ్మాయిలో తమ యిండ్లకు నడిచిపోతూ ఉన్నవారిని గూర్చిన ఆకర్షణీయమైన కథ లూకా 24:13–35 చెప్పుతోంది. వారు యేసును గుర్తించలేదు – ఆయన ప్రార్థించేవరకు (లూకా 24:30, 31). యేసు ప్రార్థించినప్పుడు ఆశ్చర్యమైన కార్యాలు జరిగాయి! తన బాప్తిస్మమందు పరలోకం తెరువబడింది. దేవుడు యేసును గుర్తించాడు (లూకా 3:21, 22)! యేసు ప్రార్థించి మోషే ఏలీయాలతో రూపాంతరం పొందాడు (లూకా 9:28–30). యేసు ప్రార్థించాడు, ఆయనను బలపరచడానికి ఒక దేవదూత వచ్చాడు (లూకా 22:43, 44). యేసు ప్రార్థించినప్పుడు సంగతులు జరిగాయి! యేసు ప్రార్థించినందున లాజరు మృతులలోనుండి లేపబడ్డాడు (యోహాను 11:41–43). యేసు ప్రార్థించాడు ఉరుము ఉరిమింది (యోహాను 12:27–33). మన అనుదినాహారము కొరకు మనం దేవుని అడిగినట్టయితే, దానికొరకు మనమాయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలసియుంటుంది.

మన పిల్లలను ప్రార్థనలో తర్ఫీదు చేయడానికి భోజనపు బల్ల చాల మంచి స్థలమై యుంటుంది. ప్రార్థనతో మన పిల్లల జీవితానికి పునాది వేయడానికి పడక సమయం కూడా గొప్ప సమయమై ఉంటుంది. యేసు ప్రార్థించెను. మనం ప్రార్థించాలి. ప్రార్థించ మన పిల్లలకు నేర్పించాలి.

యేసు రాత్రియంతా ప్రార్థించాడు (అనేక సార్లు కావచ్చు). అపొస్తులులను ఏర్పరచుకొనక ముందు, యేసు రాత్రియంతా ప్రార్థించాడు (లూకా 6:12). రాత్రుల్లో ప్రార్థించడం నాకు సులభంగా ఉంటుంది. ఎందుకో నాకు తెలియదు. ఆనియన్ క్రీక్ ఒడ్డు దిగువన నాకొక "ప్రియమైన కొండ" ఉంది. ఈ క్రమం మారిపోయింది. దేవునితో నా దినాన్ని ప్రారంభించకోరుతున్నాను.

సాధారణంగా యేసు ఒంటరిగా ప్రార్థించాడు! లూకా 5:16; 9:18; 22:41; మత్తయి 14:23 చదువు. ప్రభువు "ప్రార్థనా గది" విషయంలో ఏమి బోధించాడో దానిని ఆయన ఆచరించాడు. ప్రార్థన ఆయన వీధులలో ఎన్నడు చేయలేదు! స్థానిక

సంఘ ప్రార్థనలలో కూడా "రహస్యముంటుంది." లూకా 9:18లో ఒక రమ్యమైన కార్యం జరిగింది: "ఒకప్పుడాయన ఒంటరిగా ప్రార్థన చేయుచుండగా ఆయన శిష్యులు ఆయన యొద్ద ఉండిరి." అది గుంపు ప్రార్థన కాదు, అది రహస్య ప్రార్థన కూడా కాదు. మాటలతో ప్రార్థించునట్టుగా తన అపొస్తలులతో యేసు అంత సౌక్యంగా ఉండగలిగేడా? అది "నిశ్శబ్ద ప్రార్థనయా?" ఒకడు "నిశ్శబ్దంగా ప్రార్థించగలడా?" మనం గుంపులో కూడా ప్రార్థించగలమా? వినబడే మాటలు ఉండాలా? యేసు ఒంటరిగా ప్రార్థించాడు; యేసు యితరులతోను ప్రార్థించాడు. యేసు రహస్యంగాను, బహిరంగంగాను ప్రార్థించాడు.

## కారణాలు

ఆయన మామూలు బిజీగా ఉన్నప్పుడు ప్రార్థించాడు. ఆయన మాదిరి మన లోపాలను బయటపెడుతుంది. – మనం ప్రార్థించలేనంత బిజీగా ఉంటాం. ఆయన ఖ్యాతి శిఖరాగ్రమునకు చేరుకున్నప్పుడు, యేసు ఒంటరిగా వెళ్లి ప్రార్థించాడు (లూకా 5:15, 16) పేరు ప్రఖ్యాతులు, విజయం, అధికారం మత్తు కలిగించే శోధనలైయుంటాయి. ప్రార్థన సమయాన్ని పొదుపు చేస్తుంది. మనం ఎంత బిజీగా ఉంటే, అంత ఎక్కువగా ప్రార్థించాలి. అలుపు కూడా మన ప్రార్థనా జీవితాన్ని తడుపుతుంది.

చిహ్నములై నిలిచియుండు తీర్మానాలు చేయకముందు, యేసు ప్రార్థించెను. జార్జి బట్రిక్ ప్రార్థనపై ఒక ప్రామాణిక గ్రంథాన్ని వ్రాశాడు.[1] యేసు యొక్క ప్రార్థనా జీవితం అనే ఒక ప్రామాణిక సమాచారాన్ని ఇ. ఎం. బౌండ్స్ వ్రాశాడు.[2] "ఆయన జీవితంలో ప్రధాన సంఘటనలు ప్రార్థనచే సృజింపబడి, కిరీటం ధరింపజేయబడ్డాయి" అని అతడు అన్నాడు.[3] యేసు తన బాప్తిస్మంనొద్ద ప్రార్థించాడు (లూకా 3:21, 22). అపొస్తలులను ఏర్పరచుకొనక ముందు రాత్రంతా ప్రార్థించాడు (లూకా 6:12–16). రూపాంతరపు కొండపై ఆయన ప్రార్థించాడు (లూకా 9:28–36). సిలువకు ముందు గెత్సేమనేలో ఆయన ప్రార్థించాడు (మత్తయి 26:36–46). తన జీవితపు మైలురాయి ముందు, మధ్య; తరువాత యేసు ప్రార్థించాడు. జ్ఞాపక చిహ్నాలుగా మిగిలిపోయే మన నిర్ణయాలు ప్రార్థనలోనుండే రావాలి.

కష్టకాలంలో యేసు ప్రార్థించాడు. ఆయన ఎన్నడు భయపడలేదు. రాజకీయ సంబంధమైన రాజుగా తనను చేయాలను ప్రజలు వచ్చినప్పుడు, ప్రార్థించడానికి ఆయన ఒంటరిగా కొండకు వెళ్లెను (యోహాను 6:15). తన శిష్యులు తన్ను విడిచిపోకముందు ప్రభువు వారికొరకు ప్రార్థించాడు. ఆయన గెత్సేమనేలో ప్రార్థించాడు, సిలువలోను ప్రార్థించాడు.

ప్రధానమైన సంఘటనల వెంట, ప్రభువు ప్రార్థించాడు. మన అవసరతలలో సహాయం కొరకు మనం ప్రార్థించుతాం. తన పరిష్కారాలను బట్టి తరువాత ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తాం. లేకుంటే విజయం మన గొంతును పిసికివేస్తుంది. "దేవుని విజయాలకు" కృతజ్ఞతలు చెల్లించడం మనలను వినయంగా నిలుపుతోంది.

ఆయన మరణం ఎదుర్కొనేటప్పుడు యేసు ప్రార్థించాడు. హెబ్రీ. 5:7 ఆకర్షిస్తుంది: "శరీరధారియైయున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణము నుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున

ఆయన అంగీకరింపబడెను." (1) యేసు తన ప్రాణం కొరకు మొర్రపెట్ట విలపించాడు. (2) దేవుడు ఆయనను రక్షింపగలిగేవాడే (3) దేవుడు ఆయన ప్రార్థనను విన్నాడు, "లేదు" అని దేవుడు జవాబిచ్చాడు. యేసు దేవదూతల సైన్యాన్ని పిలిచేవాడే, అయినా అలా చేయలేదు (మత్తయి 26:53). తండ్రియొక్క భద్రతలో ఆయన సిలువను ఉంచాడు.

## కారణ సంఖ్యలు

(1) **యేసు లోబడినవాడైయున్నాడు**. లోబరచుకొనడమనేది ప్రాముఖ్యమైనది పునాదియైయుండింది. హెబ్రీ. 5:7; లూకా 22:40–46లను చూడు. సిలువను "ఆ గడియ" అని సూచించాడు. "ఆ గడియ" మీద దృష్టి నిలిపి యేసు తన జీవితాన్ని సాగించినట్టు యోహానులో మనం చూస్తాం. "ఆ గడియ" వచ్చింది. "ఆ గడియ" ఆయన విజయమైయుంది. యేసు ఆపదలకు గురియైనవాడు కాదు, ఆయన విజయుడు. ఆయన ప్రార్థించక ముందే దేవుని జవాబు ఏమో ఆయనకు తెలుసు. "లేదు, నా కుమారుడా లేదు!" అయినా ఆయన ప్రార్థించాడు. ముమ్మారు ఆయన అదే ప్రార్థన చేశాడు: "ఈ గిన్నె నాయొద్దనుండి తొలిగించుము" చెమట రక్త బిందువులవలె కారిపోయింది! యేసు గెత్సేమనేలో చేసినట్టు ఎవడు ఎన్నడు చేసియుండలేదు. దాని వెనుక దాగియున్న ముఖ్య సూత్రమేమి? "నా యిష్టము కాదు నీ చిత్తమే సిద్ధించును గాక."

**మొదటిగా ప్రార్థించు!** ఎందుకు! లోబరచుకొనడానికి! మనం లోబరచుకొనేవరకు దేవుడు మనలను ఉపయోగించుకోలేడు. మన ప్రార్థనలు లోబరచుకొనే, వదలుకొనే, సమర్పించుకొనే ప్రార్థనలైయుండాలి. విడిచిపెట్టుకొనడం నిరీక్షణ, చావు దెబ్బతోకూడిన రాజీనామా కాదు. విడిచిపెట్టుకొనడం గొప్ప దీవెనను తెస్తుంది – మానవ యిష్టం యొక్క సిలువ మరణం. "నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను" అని పౌలు అన్నాడు (గలతీ. 2:20). అక్కడ విడిచిపెట్టుకొనడం ఉంది – అక్కడ అహమునకు మరణముంది. "నేను దినదినము చనిపోవుచున్నానని" పౌలు అన్నాడు (1 కొరింథీ. 15:31). విడిచిపెట్టుకొనడం – "అహము" యొక్క పాపములనుండి, అంటే: తన చాలినతనం, ఆత్మ గౌరవం, తనకు దయచూపుకొనడం, తన్ను తాను మోసగించుకొనడం, తన్ను ద్వేషించుకొనడం – అనే వాటినుండి విడుదల చేస్తుంది. ఏమిలేని దానినుండి దేవుడు సృజించుతాడు. దేవుడు దేనిని ఉపయోగించుకోదలచుకున్నా ఏమి లేని స్థితికి అది తగ్గించబడాలి. ఇది మన యిష్టాన్ని సిలువ వేయడం – దాన్ని తుడిచివేయడం కాదు. సిలువవేయబడడమనేది లేఖనాల్లో పునరుత్థానంతో జతచేయబడింది. మనం అహమును ఖాళీచేసికొనే, లోబరచుకొనే, విడిచిపెట్టుకునే, విడుదల చేసికొనే, అప్పుడు – పునరుత్థానం పొందే ప్రార్థన చేస్తాం. ఆహారం కొరకు యేసు దేవునియందు నమ్మిక యుంచాడు (మత్తయి 4:1–4). పునరుత్థానం కొరకు ఆయన దేవునియందు నమ్మికయుంచాడు!

(2) **యేసు తనకొరకు ప్రార్థించుకున్నాడు**. ఇది కొందరు "సూపర్ – క్రీస్తులను" బాధిస్తుంది. ఎందుకంటె వారు ఆలాటి ప్రార్థనలకు అతీతులైయున్నట్టు తలంచుతారు. యోహాను 17ను శ్రద్ధగా చదువు. యేసు మొదటిగా తనకొరకు ప్రార్థించుకున్నాడు. తన మరణము ద్వారా తన మహిమకొరకు ప్రార్థించాడు! ఆయన ప్రార్థనలో

అసంబద్ధమేదీలేదు. ఇ. ఎమ్. బౌండ్స్ యిలా అన్నాడు: "ప్రార్థన ఆయన శక్తి యొక్క రహస్యము, తన జీవిత చట్టము, తన పాటునకు ప్రోత్సాహము, తన ఐశ్వర్యము యొక్క మూలము, తన ఆనందము, తన సహవాసము, తన బలమునైయున్నది."[4] తమ్మును తాము లోబరచుకున్న సహోదరులు తమ కొరకు తాము ప్రార్థించుకొనగలరు!

(3) **యేసు ఇతరుల కొరకు ప్రార్థించాడు**. యోహాను 17 మరల చదువు. ఆయన అపొస్తలుల కొరకు ప్రార్థించాడు. ఆయన సంఘం కొరకు ప్రార్థించాడు; ఆయన మనకొరకు ప్రార్థించాడు ఆయన తన శత్రువుల కొరకును ప్రార్థించాడు (లూకా 23:34; మత్తయి 5:44). సిలువలో ఆయన తన తల్లికొరకు ప్రార్థించాడు. ఆమె బాధ్యతను వహించమని ఆయన యోహానుకు ఆజ్ఞాపించాడు. పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థించాడు (యోహాను 14:16).

(4) **యేసు కృతజ్ఞతాస్తుతులతో ప్రార్థించాడు**. మనం దేవుని చూచినప్పుడు, కృతజ్ఞతతో నింపబడినవారమై నిశ్చేష్టతతో కూడిన నిశ్శబ్దంలోనికి వెళ్లతాం. ఆహారం కొరకు, విజయవంతమైన పరిచర్యకొరకు, లాజరును మృతులలోనుండి లేపడానికి, యేసు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాడు. ఆయన ఆతురతగా ప్రార్థన చేశాడు. ఆయన చెమట రక్త బిందువులవలె పడింది. యేసు "ప్రార్థించు క్రీస్తయి" ఉన్నాడు.

"ప్రభువా, నేను ప్రార్థనయందు నమ్మికయుంచను.
నేను నీయందు విశ్వాసముంచుచున్నాను.
విశ్వాసంతో ప్రార్థన చేయ నాకు నేర్పించండి."

---

సూచనలు

[1]George A. Buttrick, *Prayer* (New York: Abingdon Press, 1942). [2]E. M. Bounds, *The Reading of Prayer* (Grand Rapids, Mich.: Baker Book House, 1924). [3]Ibid., 70. [4]Ibid., 73.

---

## ప్రార్థనను గూర్చిన ఆలోచన

"నీవు ప్రార్థించిన అనుదిన ఆహారము నీకు లభించినప్పుడు, అది పిండివంట కానందుకు సణుగకు."

"జీవితం మోకాళ్లమీదికి ఒరిగేలా నిన్ను చేసినప్పుడు, నీవు ప్రార్థించే స్థితిలో ఉన్నావు."

"తప్పులు దిద్దుకొనడానికి ప్రార్థించడం మంచిదే, కాని ముందుగానే ప్రార్థించియుంటే అన్నిటిని చేయకుండ తప్పింపబడేవారమే."

"దేవుని చిత్తానికి వెలుపల ఉన్నది తప్ప ప్రార్థన చేరక వెలుపల ఉండేది ఏదీ ఉండదు."